నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 26 మార్చి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# అభివృద్ధే మా అజెండా

- వి.పి.ఆర్ దంపతులు - మేం మాటలు చెప్పే వాళ్లం కాదు.. అభివృద్ధి చేసి చూపేవాళ్లం
- కోవూరు బాగు పడాలంటే ఉమ్మడి ప్రభుత్వం రావాల్సిందే
- విడవలూరులో బహిరంగ సభ.. భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



**నెల్లూరు (మేజర్ న్యూస్) :** వేమిరెడ్డి దంపతుల తొలి ఎన్నికల ప్రచారం గ్రాండ్ సక్సెస్ అయింది. వి ఫర్ విక్టరీ అన్నట్టుగా విడవలూరులో జనం వేమిరెడ్డి దంపతులకు అపూర్వ స్వాగతం పలికారు. తెలుగుదేశం-జనసేన- బిజెపి నెల్లూరు పార్లమెంట్ మరియు కోవూరు అసెంబ్లీ నియోజక అభ్యర్థులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రాకతో విడవలూరులో పండుగ వాతావరణం నెలకొంది. వందల మంది తెలుగు దేశం,జనసేన, బిజెపి కార్యకర్తల హర్షధ్వానాల మధ్య వేమిరెడ్డి దంపతులు ప్రచార రథం ఎక్కారు. వేలాదిగా తరలివచ్చిన టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల జయ జయధ్వానాల మధ్య కార్యకర్తలకు అభివాదాలు చేస్తూ వేమిరెడ్డి దంపతులు ప్రచారంలో ముందుకు సాగారు. దారి పొడవుగా పూలవర్షంతో విడవలూరు పసుపుమయమైంది. టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య సాగిన ఎన్నికల ప్రచారం విజయోత్సవ సంబరాన్ని తలపించింది. స్థానిక అంకమ్మ ఆలయాన్ని సందర్శించిన వేమిరెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు అందుకున్నారు.అనంతరంవిడవలూరులో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార వేదికను అలంకరించిన వేమిరెడ్డి దంపతులకు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు గజమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. కోవూరు ఆడపడుచుగా మీ ముందుకు వస్తున్నానని, పవిత్రమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనిచేస్తానని స్పష్టం చేశారు. మంచి చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, అవినీతిరహిత, వివాదరహిత కోవూరును ఏర్పాటు చేసుకోవడమే మన లక్ష్యమని స్పష్టం

మిగతా 2లో

# క్రిస్టియన్ మైనార్టీ సెల్ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు



**నెల్లూరు (మేజర్ న్యూస్) :** నెల్లూరు రామ్మూర్తి నగర్‌లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి కార్యాలయంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ రాజేష్ ఆధ్వర్యంలో కనపర్తిపాడు నుంచి వంద మందికి పైగా యువత మహిళలు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి విజయసాయి రెడ్డి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విపరీతమైన

మిగతా 2లో

# క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీఠ వేసింది చంద్రబాబే

- టీడీపీ హయాంలో 277 క్రైస్తవ ప్రార్థనమందిరాలకు రూ.45 కోట్లు ఇచ్చాం - విదేశీ విద్య కింద 68 మంది క్రైస్తవ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు ఇచ్చి ప్రోత్సహించాం - జెరూసలేమ్ యాత్రకు 2500 మందిని పంపాం - క్రైస్తవ మహిళ సోదరీమణులకు ఆర్థికస్వాలంభన చేకూర్చాం - జగన్ వచ్చాక క్రైస్తవుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు - క్రైస్తవులకు సంబంధించిన పథకాలన్ని రద్దు చేశారు
- రానున్న టీడీపీ ప్రభుత్వంలో క్రైస్తవులకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్న డాక్టర్ పొంగూరు నారాయణ - నెల్లూరులో సూపర్ సిక్స్ పథకాల పోస్టర్స్ విడుదల

**నెల్లూరు (మేజర్ న్యూస్) :** క్రైస్తవులకు ప్రత్యేక పథకాలు అందజేసి అన్నీరంగాల్లో ప్రాధాన్యతను ఇచ్చిన ఘనత టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని మాజీ మంత్రి, నెల్లూరు నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నగరంలోని గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు, క్రైస్తవసోదరులతో కలిసి ఆయన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్స్‌ను విడుదల చేశారు. అనంతరం పలువురు క్రిస్టియన్

మిగతా 2లో



# పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు

- ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు సహాయ కేంద్రాలు
- మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్



# తెలుగుదేశం అంటేనే అభివృద్ధి..



- సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

# ఒక్క అవకాశం ఇస్తే ఉదయగిరిని అభివృద్ధి చేసి చూపిస్తా.....

- ఉదయగిరి ఆత్మీయ సమావేశంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



**ఉదయగిరి (మేజర్ న్యూస్):** ఒక్కసారి అవకాశం ఇస్తే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని మహిళలకు ఆర్థిక స్వాతంత్రం తీసుకొస్తానని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక శోభా కాంప్లెక్స్ ప్రాంగణంలో

మిగతా 2లో

# ఎన్డీఏ కూటమికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మద్దతు



# రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల కలిసిన రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ నేత అమరావతి కృష్ణారెడ్డి



# క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీఠ వేసింది చంద్రబాబే

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాసుతో పాటు పలువురు క్రైస్తవ సోదరులంతా కలిసి నారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 277 క్రైస్తవ ప్రార్థనమందిరాలకు 45 కోట్ల రూపాయలు ఇచ్చారన్నారు. విదేశీ విద్య కింద 68 మంది క్రైస్తవ విద్యార్థులకు ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు ఇచ్చి ఉన్నత విద్యను చంద్రబాబు ప్రోత్సహించారని తెలిపారు. జెరూసలేమ్ యాత్రకు 2500 మందిని పంపడం జరిగిందన్నారు. క్రిస్మస్ కు క్రిస్మస్ కానుక ఇచ్చేవారని గుర్తుచేశారు. మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని, సబ్సిడీ లోన్స్ ఇచ్చి 4300 మందికి ఉపాధి పథకాల ద్వారా వారి జీవితంలో చంద్రబాబు వెలుగు నింపారని తెలియజేశారు. అయితే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత క్రైస్తవులకు అన్ని రంగాలలో తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి క్రైస్తవులే బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం క్రిస్టియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాసు మాట్లాడుతూ గతంలో బిజెపితో పొత్తు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు 11 సంక్షేమ పథకాలు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు క్రైస్తవులకు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను కూడా ఇచ్చారన్నారు. ఈ 17 సంక్షేమ పథకాలను ప్రతి క్రిస్టియన్ గడప గడపకు తీసుకెళ్తామని చెప్పారు. క్రైస్తవులకు చంద్రబాబు పెద్దపీఠ వేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ సురేంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు

**కావలి (మేజర్ న్యూస్ ):** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కావలి పట్టణంలోని పాతవూరులో గల మున్సిపల్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కావలి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శీనానాయక్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని, ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టిసారించామని, వేసవికాలం దృష్ట్యా ఎండ, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం బి ఎల్ ఓ ల వద్ద ఓటరు జాబితాలను కలెక్టర్ పరిశీలించి, వికలాంగులు, వృద్ధుల ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్...**

2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కావలి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. సి విజిల్, 1950 కాల్ సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీసి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, వి వి టి, ఎస్ ఎస్ టి బృందాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్, డి ఈ సాయిరాం, సెక్టోరల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, బి ఎల్ వోలు ఉన్నారు.

### రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల కలిసిన రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ నేత అమరావతి కృష్ణారెడ్డి

**నెల్లూరు(మేజర్‌న్యూస్):** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని సోమవారం రాష్ట్ర హెూటల్స్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా హెూట ల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, 25 కళా సంఘాల గౌరవాధ్యక్షులు అమ రావతి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయ ంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి అమరావతి కృష్ణారెడ్డి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీర్జాన్, హరినాథ్ రెడ్డి, పలువురు కళాకారులు ఉన్నారు.

### క్రిస్టియన్ మైనార్టీ సెల్ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

ఆదరణ పెరుగుతుందని అన్నారు. పార్టీల్లో చేరిన వారికి సముచిత గౌరవం భరోసా అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు రాజేష్‌వారి అనుచరుగణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోష ంగాఉందని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు మేలు చేసేలా జగన్మోహన్ రెడ్డి పాలన అందించారని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పాలనను మెచ్చి ఈరోజు ఎంతో మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతు న్నారని.. పార్టీ గెలుపుకు ఇది సంకేతం అని అన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే ఉదయగిరిని అభివృద్ధి చేసి చూపిస్తా..

ఉదయగిరి మండలంబిజెపి నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం మరియు పరిచయ కార్యక్రమాన్ని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కదిరి రంగారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గత 40 సంవత్సరాలుగా ఇక్కడ పాతుకుపోయిన మేకపాటి కుటుంబం ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేస్తున్నారని అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమన్నారు. త్రాగు సాగునీరు తీసుకొస్తామని చెప్పి రాజకీయాలు చేస్తున్నారు తప్ప ఆచరణ శూన్యమన్నారు. ఇక్కడ ఎన్నారైలే కాదు ఎన్ ఆర్ యు లు కూడా ఉన్నారన్నారు. ప్రత్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల తర్వాత కమిటీని ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేస్తానని చెబుతున్నారని అంటే ఇంతకాలం ఏం చేశారని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల కాలం ముందు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశామని అంతకుము ందే ఆరు నెలల కాలం 8 మండలాల్లో కావలసిన వనరుల గురించి సర్వే చేయించుకోవడం జరిగింద న్నారు. వాటి ఆధారంగానే ట్రస్టు ద్వారా 17 కార్యక్రమా లను ఏర్పాటు చేశామన్నారు. సుమారు లక్ష మందిని కలుసుకోవడం జరిగిందన్నారు. 750 మంది కి పెళ్ళికానుకలు ఇచ్చామన్నారు. ఎంతోమంది అభాగ్యుల ను ఆదుకున్నామన్నారు. సుమారు 30 వేల మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిం చి వారికి విలువైన మందులు అందజేయడం జరిగింద న్నారు. ఎంతోమందిని గుండె సంబంధిత వ్యాధులనుండి కాపాడమన్నారు. అదేవిధంగా ప్రతిరోజు 600 నుండి 700 వరకు అన్నా క్యాంటీన్ ద్వారా వింజమూరులో ఆకలి తీరుస్తున్నామన్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఓడిపోతానని అర్థమై అర్థరహితమైన ఆరోపణలు పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. వీటిని క్రమశిక్షణ కలిగిన మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి కోట పై తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని ఘంటా పదంగా చెప్పారు. టిడిపి అధికారంలోనికి రాగానే టిడిపి జనసేన బిజెపి కార్యకర్తల జోలికి వచ్చిన వారి ప్రతి ఒక్కరి లెక్క తెలుస్తానని తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. లేకుంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, టిడిపి నాయకులు కార్యకర్తలు తీవ్ర స్థాయిలో నష్టపోతారని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు ఎన్ డి ఏ ప్రభుత్వాన్ని కోరుకోవాలన్నారు. వచ్చే ప్రభుత్వం తెలుగుదేశం దే కాదని జనసేన బిజెపి తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడిఅభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అందరికీ సుపరిచితులని ఈ ప్రాంతానికి ఆయన ఎంతో చేశారని ఫ్లోరైడ్ బారి నుండి ఎన్నో కుటుంబాలను కాపాడిన నేతగా ఆయన ప్రజల గుండెల్లో ఉన్నా రన్నారు. కనుక అటువంటి నాయకుడిని ఎంపీగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కనుక వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సైకిల్ గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ సైకిల్ గుర్తుపై ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి ప్రతి ఒక్కరు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ప్రార్థించారు. ముందుగా ఉదయగిరి ట్యాంక్ బండ్ నుండి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానుల. ఆత్మీయ సమావేశంలో గజమాలతో కాకర్ల సురేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామాల వారిగా నాయకులు శ్రీ కాకర్ల సురేష్ గారిని పరిచయం చేసుకుంటూ శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాజీ బిజెపి అధ్యక్షులు భరత్ కుమార్ యాదవ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిచెర్ల వెంకటనారాయణ బిజెపి లీగల్సేల్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ టిడిపి నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి కన్వీనర్ చింతన బయన్న బిజెపి నాయకులు బాలకృష్ణారెడ్డి మన్నేటి శ్రీనివాసరెడ్డి నారాయణరెడ్డి ఉదయగిరి కన్వీనర్ వెంకటస్వామి ఆవుల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా అజెండా



చేశారు. ప్రతి ఒక్కరూ ఒక్కతాటిపైకి వచ్చి ఎన్నికల్లో పనిచేయాల్సి ఉందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఉత్సాహం చూస్తుంటే గెలుపు ఖాయమని అన్నారు. మీ ఓటు ద్వారా ఐదేళ్ల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. చంద్రబాబు గారు చెప్పిన సూపర్ 6 పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంతో రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రజలందరూ సైకిల్‌కు ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తనకు మాటలు తక్కువ అని , పని ఎక్కువ చేస్తామన్నారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని, ఎంపీగా నన్ను గెలిపించాలని కోరారు. ప్రచార వేదిక నుంచి టిడిపి సీనియర్ నాయకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మందపాటిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్ జనసేన మండల కార్యదర్శి శ్రీనివాసరావు తడితురులు మాట్లాడుతూ టిడిపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి సేవా కార్యక్రమాలను కొనియాడారు. సేవా ధృక్పదం ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు ఎంపీగా.. కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డి ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలకు సందేశమిచ్చారు.

# తెలుగుదేశం అంటేనే అభివృద్ధి

**ముత్తుకూరు మార్చి 25 (మేజర్ న్యూస్) :** తెలుగుదేశం అంటేనే అభివృద్ధి అని సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని ఇందిరమ్మ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన చేపట్టారు. సోమిరెడ్డి తో పాటు ఆయన సతీమణి శృతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని సాగించారు. అనంతరం సమన్వయకర్త సోమిరెడ్డి మాట్లాడారు. మరో 50 రోజుల్లో రాష్ట్రంలో పరిపాలన మారే అవకాశం ఉందన్నారు. టిడిపి అధికార ంలోకి వచ్చిన తర్వాత పార్టీ కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని సమన్వయకర్త పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజయం సాధించే విధంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కోదండ రామయ్య ,పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుపెడ కాల కాంతారావు , నియోజకవర్గ మత్స్యకారకమిటి విభాగం అధ్యక్షులు ఏడుకొండలు, తెలుగు యువత నాయకులు అరెద్దుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మద్దతు

**వింజమూరు (మేజర్ న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ విషయంలో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిచాలని మాదిగలకు రాజకీయ ప్రధాన్యత, మరియు మాదిగల సంక్షేమంకై ప్రభుత్వ అన్ని రంగ సంస్థలలో మాదిగల వాట ఇవ్వాలని ఆదివారం ఉండవల్లిలో తెలుగు దేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో చర్చలు జరిగాయని, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో జరిగిన చర్చలు సఫలం అయ్యాయని అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తో కలసి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన నెల్లూరు జిల్లా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ,మరియు వారితో పాటు జిల్లా ముఖ్యనేతలు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## జనసేన బిజెపి పొత్తుతో టిడిపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని భువనేశ్వరం మురళీకృష్ణ తెలిపారు. సోమవారం రేబాల గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. 26వ తేదీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ర్యాలీని, సభను విజయవంతం చేయాలని కోరారు. మేము అంతా కలిసి తెలియజేసిన పార్టీకి విజయానికి కృషి చేయాలని జనసేన, బిజెపితో కలిపి మేమంతా నియోజకవర్గంలో పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని గెలిపించాలని అలాగే పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ మండలంలో ఉండే నాయకులంతా కలిసి మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. 26వ తేదీ తెలుగుదేశం పార్టీలో మా మిత్రులు శ్రేయోభిలాషులు అందరితో కలిసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రేబాల ఆంజనేయ విగ్రహం వద్ద నుండి బుచ్చిరెడ్డిపాలెం టోల్ ప్లాజా వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని టోల్ ప్లాజా వద్ద లేఅవుట్ లో బహిరంగ సభ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు జనసేన పార్టీ అభిమానులు భారతీయ జనతా పార్టీ అభిమానులు అందరూ స్వచ్ఛందంగా వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ బహిరంగ సభకు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రముఖ నాయకులు మండల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ లక్ష్మయ్య, గుత్తా శ్రీనివాసులు, కత్తి మహేష్, రాగి రమేష్, చోళ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల చౌడేశ్వరి సేవలో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పట్టణ పరిధిలోని బీసీ కాలనీలో వేంచేసియున్న గ్రామ విలవేల్పు బాల చౌడేశ్వరి అమ్మవారికి ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీసీ కాలనీ టిడిపి నేత నీలం పెరుమళ్ళ మొక్కుబడి నేపథ్యంలో తమ నివాసంలో పూజలు చేసుకుని భాజా భజంత్రీలు మంగళ వాయిద్యాలు బాణాసంచాల తో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని బాల చౌడేశ్వరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఊరేగింపు కార్యక్రమంలో కాకర్ల సురేష్ పాల్గొని ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకర్ల సురేష్ గారికి అమ్మవారి మాలధారణ చేయడంతో పాటు కర్పూర హారతులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. బాల చౌడేశ్వరి అమ్మవారి తీర్థ ప్రసాదాల స్వీకరించి అమ్మవారి కృపకు కాకర్ల సురేష్ పాత్రలయ్యారు. పై పూజా కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావు జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు ఐ టి డి పి నాయకులు ఆరికొండ శ్రీనివాసులు సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు ఇతర నాయకులు భక్తులు బీసీ కాలనీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కాకాణి పూజిత ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



**పొదలకూరు మేజర్ న్యూస్..**నిజంగా ఓ వ్యక్తి నిశ్వార్థంతో రాజకీయాల్లోకి దిగి, ప్రజలకు సేవచేస్తే.. ఆ ప్రజలు ఆ నాయకుడ్ని, వారి కుటుంబ సభ్యులను సైతం గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తారన్నది అక్షరసత్యం అని కాకాణి పూజిత అన్నారు. సోమవారం ఆమె తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ను గెలిపించమని కోరుతూ స్థానిక కెఆర్ఆర్ నగర్ నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రజలు ఆమెను స్వాగతించిన తీరు, వారి గుండెల్లో కాకాణి కు వున్న స్థానాన్ని చూసి ఓ తరుణంలో పూజిత భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓ వ్యక్తి ఎలాంటి స్వార్థం లేకుండా రాజకీయాల్లోకి దిగి ప్రజలకు స్వచ్ఛమైన సేవలందిస్తే ఆ ప్రజలు ఆ నాయకుడ్ని గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తారని అన్నారు. ఇవాళ నేను ప్రచారం మొదలుపెట్టగానే లభించిన ఆ ఆదరణ జీవితాంతం మర్చిపోలేనన్నారు. అలాగే తన తండ్రి చేసిన మేలును గుర్తించి రాబోయే ఎన్నికల్లో మరోమారు తన తండ్రిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కోణం బ్రహ్మయ్య, మోపురు శ్రీనివాసరెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మల్లిక చిట్టెమ్మ, తెనాలి నిర్మలమ్మ, అంజాద్, వేణుగోపాల్ రెడ్డి, శివకుమార్, అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల్ని హృదయంలో పెట్టుకుని చూసుకుంటా..

### వ్యాపారస్తులకు అండగా ఆత్మీయ సమావేశంలో కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం సాయంకాలం ఆర్యవైశ్య మిత్రులతో స్థానిక బృందావనం కాలనీలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి పట్టణ ఆర్యవైశ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని లో కావలి తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణ ఆర్యవైశ్యులను తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, వారికి ఏ సమయంలోనైనా ఆపద అంటే నేను అండగా నిలబడతానని, కావలి కావలి పట్టణ అభివృద్ధికి అన్ని విధాల సహకరించే విధంగా నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని తెలిపారు. అంతేకాకుండా కావలి పట్టణంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ప్రజల కష్టాన్ని దోచుకుంటూ ప్రకృతిని దోచుకుంటూ, ప్రభుత్వ కావలి నియోజక వర్గాన్ని సర్వనాశనం చేసిన వారిని పారద్రోలి నూతన అధ్యాయానికి నూతన మార్పు కి ప్రజలు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ శాఖల్లో నాకు వాటాలు వద్దు బెల్లం అమ్మితే జైలుకు పంపే వ్యవస్థ మారాలి. బంగారం దొంగల్ని పట్టుకోకుండా వ్యాపారస్తులపైనే వారు చేస్తున్న దాడులు అంటే ఎమ్మెల్యే ప్రజలకు బాధ్యతగా ఉండాలి కానీ భారం గా ఉండకూడదని 42 సంవత్సరాలుగా కావలి పట్టణ ప్రజలతో కలిసి నడుస్తూ ఎక్కడ కూడా తప్పులు పొరపాట్లు చేయకుండా ఉన్నానని అధికార పార్టీ వాడిలాగా ఉత్సవాలు తిరునాళ్ల పేర్ల, డాక్టర్ల దగ్గర ,వ్యాపారస్తుల దగ్గర, వసూలు చేయలేదని కరోనా సమయంలో దాతలు ఇచ్చిన లక్షల రూపాయలు చెక్కులు, నిధులు ఏమయ్యాయి అని కావ్య సూటిగా ప్రశ్నించారు. నేను తండ్రికి ఆసరాగా అరకపట్టి దున్నీ పీజీ వరకు చదువుకున్నానని, రైతులు వ్యాపారస్తుల కష్టం నాకు తెలుసని, కావలి అభివృద్ధికి ఇద్దరే కారణం జవహర్ భారతి కళాశాల సంస్థను స్థాపించి ఎందరో విద్యార్థుల ఉపాధి కల్పించిన దొడ్ల రామచంద్రారెడ్డిఅని, అనేకమైన రకాల వ్యాపారాలు నిర్వహిస్తూ వేలాదిమంది కి ఉపాధి కల్పిస్తున్న ఆర్యవైశ్యులు ఉన్నారని, వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఒక్కసారి నన్ను, గెలిపించి ఆశీర్వదించండి మీకు తోడుగా ఎల్లప్పుడూ ఉంటానని కృష్ణారెడ్డి ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి నుండి భారీ వైసీపీలోకి చేరికలు.



**కావలి మేజర్ న్యూస్**: న్యూస్ తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీలోకి భారీగా ప్రజలు చేరుతుండడం చూసి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వెన్నులో వణుకు పుట్టిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో కావలి పట్టణానికి చెందిన ఒకటో వార్డు టిడిపి నాయకులు బుట్టి పేరయ్య, ప్రవీణ్ జాషువా, నవీన్, నాని, మాలకొండయ్య, మరియు మహిళలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. పులి చక్రపాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాల ఇస్తున్న ప్రాధాన్యతను ఆకర్షించిందని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో పని చేసే వారికి గుర్తింపు లేదని అక్కడ అంతా కూటములు పెత్తందారులే హవా నడుస్తుందని ,వారు తమ ఆవేదన వ్యక్తపరిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్ ప్రజా రంజక పాలనను చూసి టిడిపి పార్టీని వైఎస్ఆర్సిపి లో చేరడం శుభపరిణామని పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసే తెలుగుదేశం పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేరని వైఎస్ఆర్సిపి విజయం సాధిస్తుందని తెలిపారు.



## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం బొమ్మ వరం పంచాయతీలోని అగ్రహారం గ్రామంలో సోమవారం ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా ను అందజేశారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు అక్కల రెడ్డి నారాయణ, అక్కల భాస్కర్ రెడ్డి లు అందజేశారు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గూడూరు కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అజీజ్ తో మాజీ మంత్రి సోమిరెడ్డి భేటీ



**నెల్లూరు , (మేజర్ న్యూస్,)**నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు నగరంలోని వారి నివాసంలో మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి అజీజ్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు పలు అంశాల పై చర్చించారు.

# రేపు ధ్రువ పత్రాల పంపిణీ

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి పట్టణంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ మార్క్ ద్వారా పీఎంఎస్ కర్మ పథకంలో గత రెండు నెలల క్రితం తాపీ పనిలో ఆరు రోజులు శిక్షణ పొందిన వారికి బుధవారం న్యాక్ కార్యాలయంలో ధృవపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని సోమవారం కేంద్ర నిర్వాహకులు లక్కినేని ప్రకాష్ ప్రకటనలో పేర్కొన్నారు శిక్షణ పొందిన వారు ధృ వ పత్రాలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు మద్దతు తెలిపిన వామపక్ష మహిళా నేత



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి వివిధ పార్టీల నుంచి మద్దతు అందించే వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుంది. ఇందులో భాగంగా రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో గత కార్పొరేషన్ ఎన్నికల్లో 31వ డివిజన్ నుండి కమ్యూనిస్టు పార్టీ తరఫున కార్పొరేటర్ గా పోటీ చేసిన ఓబుల రమాదేవి స్వచ్ఛందంగా నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసి తన మద్దతును ప్రకటించింది. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానని, డివిజన్ లోని వైసీపీ ముఖ్య నాయకులు అందరితో కలిసి సమిష్టిగా పనిచేసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి భారీ మెజారిటీ వచ్చేందుకు శ్రమించడం జరుగుతుందని పార్టీలో చేరిన ఓబుల రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమంకు ఆకర్షితులై వామపక్ష పార్టీల నుండి వైఎస్ఆర్సీపీలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మహిళా నాయకురాలు ఓబుల రమాదేవిని అభినందిస్తూ మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఓబుల రమాదేవికి వైయస్సార్సీపి కండువా కప్పి పార్టీలకి సాధనంగా వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 31వ డివిజన్ ఇన్చార్జిలు చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, టీవీఎస్ కమల్( క్లస్టర్ 3 అధ్యక్షులు), బోయిల్లా ఆదిరెడ్డి, డివిజన్ నాయకులు కాలేషా, జయరాం రెడ్డి, రఫీ తదితరులు ఉన్నారు.

# ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న దగ్గర ఓటర్లు ఓటరు సహాయ కేంద్రాలు మౌలిక వసతులు పై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్.





**కావలి మేజర్ న్యూస్:** ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నెల్లూరు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరి నారాయణన్ సోమవారం తెలిపారు. కావలి పట్టణంలోని పాత ఊర్లో గల మున్సిపల్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కావలి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ సీనానాయక్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యానికి గురి కాకుండా, ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు నిర్దిష్టంగా వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటర్ సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగానూ వినియోగించుకోవడం ఎలాటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్ర ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రాల్లో ఉందో తెలుసుకొని ఆ పోలింగ్ కేంద్రాల కేంద్రానికి సులువుగా ఓటరు వెళ్లి ఓటు వేసుకోవచ్చు కలెక్టర్ తెలిపారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించామని వేసవికాలం దృష్ట్యా ఎండలు వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు, వసతి ఏర్పాటు చేయడం మరియు త్రాగునీరు,ఫస్ట్ ఎయిడ్ అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు అధికారులకు లేకుండా రాంపులు ఏర్పాటు విద్యుత్తు లైట్లు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు.

# 33వ డివిజన్ నుండి పలువురు వైసీపీలో చేరిక





## వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుంచి రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో సోమవారం సాయంత్రం ఆ డివిజన్ ఇంచార్జ్ బెజవాడ మేఘనాథ్ సింగ్ ఆధ్వర్యంలో పలువురు చేరారు. వైసీపీలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారికి వైఎస్ఆర్సిపి కండువా కప్పి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తన నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి 33 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన క్రైస్తవ సోదరులు



## .. పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన ఎంపీ ఆదాల

**నెల్లూరు (మేజర్ న్యూస్)** ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి పన్నుతున్న రాజకీయ వ్యూహాలతో రూరల్ తెలుగుదేశం పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో 24వ డివిజన్ కనపర్తిపాడు గ్రామం నుండి వంద మంది క్రైస్తవ సోదరులు నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ దాసరి రాజేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య ప్రోత్సాహంతో, 24వ డివిజన్ ఇన్చార్జీలు నీళ్ల సునీల్ యాదవ్ ఉడత మురళీ యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి సహకారంతో 100 మంది క్రైస్తవ సోదరులు వైసీపీలో చేరారు. నెల్లూరు రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా పార్టీలో చేరిన క్రైస్తవ సోదరులకు వైస్సార్సీపీ కండువా కప్పి నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఉదయగిరి నరసింహులు గౌడ్, లేబూరు పరమేశ్వర్ రెడ్డి, మాదా బాబు, బెల్లంకొండ వెంకయ్య వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ప్రాంతంలో కోట్లవ్యయపు

## ఎత్తిపో(యిన)తల పథకాలు

## -పునరుద్ధరణ యోచనేలేని ప్రభుత్వాలు

## -ఎన్నికలవేళ హామీలైనా ఇస్తారా!!

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో దశాబ్దాల తరబడి కోట్ల రూపాయల నిధులు వ్యయం చేసి ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు వాటి ఆనవాళ్ళుకూడా లేకుండా నిరుపయోగం కాగా వాటిని పునరుద్ధరించాలని పలువురు రైతులు కోరినా ప్రయోజనం లేకపోయింది. సాగునీటి వనరులను పెంచాలని, భూగర్భజలాలమట్టం గణనీయంగా పెంచాలని, వర్షాధారపు సాగునీటి వనరులున్న గ్రామాల రైతులకు సాగునీరందించాలని భావించిన ప్రభుత్వం ఇరిగేషన్ అభివృద్ది కార్పోరేషన్ (ఐడిసి) ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కోట్లాది రూపాయల వ్యయంతో ఆత్మకూరు ప్రాంతంలోని పలు గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేశారు. భూమిఅభివృద్ధి పథకం ద్వారా కూడా నిధులు వ్యయం చేశారు. కానీ క్రమేణా నిర్వహణా లోపంతో ఆపథకాలు మరుగునపడిపోయాయి. లక్షలు వ్యయం చేసిన ఈ పథకాల లక్ష్యం గొప్పదే అయినా నీరుగారిపోయింది. గత రెండు సంవత్సరాలుగా పుష్కలంగా వర్షాలు కురిసి సాగునీటి కొరత లేకుండా రైతులు పంటలు సాగుచేసుకుంటుండగా గత ఏడెమినిది సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడడం, పైతట్టు ప్రాంతాల నుండి సోమశిల జలాశయంకు మాత్రం కొంతమేరకు నీరు రప్పించడం, ఆపరిధిలోని రైతులు మాత్రం కష్టంగా ఒక పంట పండించుకోవడం తెల్సిందే. గత ప్రభుత్వం సాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నామని, దాంతోపాటు గతంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను కూడా పునరుద్ధరిస్తామని ప్రకటించగా అందరూ ఆశపడినా ప్రభుత్వం మళ్ళీ వాటి గురించి పట్టించుకోలేదు. గతంలో ఐడిసి ద్వారా ఎత్తిపోతల పథకాలు, చెక్‌డ్యామ్‌లు, ఊటచెరువులు నిర్మించారు. ఆత్మకూరు ప్రాంతంలో నారంపేట వద్ద మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు ల్యాండ్‌సీలింగ్ ద్వారా దాదాపు 175 ఎకరాల భూమిని సిజెఎఫ్&ఎస్‌గా ప్రభుత్వం ద్వారా చెర్లోయడవల్లి, నారంపేట, రావులకొల్లు గ్రామ ఎస్సీ,ఎస్టీ,బిసిలకు పంపిణీ చేశారు. 1994లో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి ఎత్తిపోతల పథకం కోసం 14.4లక్షల రూపాయలు మంజూరు చేసి ఏర్పాటు చేయించారు. కొంతకాలానికి ఆపథకం నిరుపయోగం కావగం, బొగ్గేరు గట్టున నిర్మించిన మోటర్‌షెడ్ శిథిలం కావడం, మోటర్లు పూర్తిగా చెడిపోవడం, కొంతకాలానికి అప్పటి ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు నారంపేట ఎత్తిపోతల పథకం, పొలాలను పరిశీలించి స్వంత నిధులతో కొన్ని బావులు త్రవ్వించడంతోపాటు ప్రభుత్వం ద్వారా 20బావులు త్రవ్వించి అందరికీ ఆయిల్ ఇంజన్లు సమకూర్చినా అవికూడా కొంతకాలానికి మరుగునపడిపోయాయి. ఇటీవల ఆపొలాలను పారిశ్రామిక పార్క్‌గా శంఖుస్థాపన గావించారు. ఇక ఈఎత్తిపోతల పథకం పునరుద్ధరించాల్సిన అవసరం లేకుండా పోయింది. బొల్లినేని కృష్ణయ్యనాయుడు మండలంలోని మురుగుళ్ళలో కూడా ఎత్తపోతల పథకాన్ని స్వంత నిధులతో పునరుద్ధరించగా కొంతకాలానికి నిరుపయోగమైంది. మండలంలోని వెంకట్రావుపల్లిలో 1971లో 50మందికి, 1990లో32మందికి 5లక్షల రూపాయలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయగా భూమిఅభివృద్ది పథకం ద్వారా 80వేల రూపాయలిచ్చారు. కానీ ఈపథకం కూడా వినియోగంలో లేదు. 1987లో వెన్నవాడలో కుంపుడుబావుల పథకం 4లక్షల రూపాయలతో మంజూరైంది. అదీ నిరుపయోగమైంది. 1999లో అప్పారావుపాళెంలో 18లక్షలరూపాయలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయగా బోర్లు,ఫిల్టరుపాయింట్లు వేసి మామిడి మొక్కలు నాటించగా నాలుగేడ్లకే కనుమరుగయ్యాయి. ఈవిధంగా నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయని, నీరు-చెట్టు అని సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిన గత ప్రభుత్వం వద్ద ఈపథకాలను పునరుద్ధరించాలని కోరినా పట్టించుకోలేదని పలువురు రైతులు ఆవేదనతో పేర్కొన్నారు. ఈ ప్రభుత్వమైనా ఆయా పథకాలను పరిశీలించి ఏమాత్రం అవకాశాలున్నచోట పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నా ఫలితం లేకపోగా ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎవరైనా హామీ అయినా ఇస్తారేమో చూడాల్సి ఉంది.

# "ఆనం" సమక్షంలో తెలుగుదేశంలోకి కొనసాగుతున్న వలసలపరంపర

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలపరంపర ముమ్మరంగా భారీగా కొనసాగుతోంది. ఈనియోజకవర్గంనుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్న మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలనుండి పలువురు ప్రముఖులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వందలాది కుటుంబాలవారు ఆయా స్థానిక నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశంలో చేరుతున్నారు. వారందరినీ రామనారాయణరెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కండువాలు వేసి ఆత్మకూరులో తెలుగుదేశం విజయకేతనం ఎగురవేయడంలో అందరూ పట్టుదలగా భాగస్వామ్యులు కావాలని కోరుతున్నారు. తాజాగా ఆత్మకూరు మండలం ఆరవేడుకు చెందిన మాజీ ఎంపిటిసి మెంబర్, మాజీ సర్పంచ్, కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఇతర రాష్ట్రంలో ఉన్న గోగిరెడ్డి పెంచలరెడ్డి, మర్రిపాడు మండలం డిసిపల్లికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, కొంతకాలంగా ఇతర రాష్ట్రంలో ఉంటున్న దేవరాల గంగాధర్‌యాదవ్‌లు ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం తీర్థం స్వీకరించారు. వారికి పార్టీకండువాలు వేసిన ఆనం పార్టీలోకి స్వాగతించారు. ఆరవేడుకు చెందిన ఉల్లగంటి శ్రీనివాసులురెడ్డి కూడా టిడిపిలో చేరారు. సంగం మండలం జెండాదిబ్బ, తూర్పుఅరవపాళెంలకుచెందిన అత్తిపాటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో కరకంబాకం ఆది, హజరత్తయ్య,మస్తాన్, తాండ్ర రాధయ్య, నెల్లూరు ప్రసాద్, నెల్లూరు చంద్రశేఖర్, అత్తిపాటి హజరత్తయ్య, అత్తిపాటి పెంచలయ్య, పూనా మల్లి, హజరత్తయ్య, వీరపురెడ్డి, బాలాజీ, తాండ్ర నవీన్‌లు వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరగా రామనారాయణరెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. మర్రిపాడు మండలం పెగళ్ళపాడులో మండల టిడిపి నాయకుడు శాఖమూరు నారాయణనాయుడు ఆధ్వర్యంలో 50కుటుంబాలవారు వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరారు. వారందరికీ పార్టీకండువాలు వేసిన రామనారాయణరెడ్డి తెలుగుదేశం కుటుంబంలోని ఆహ్వానించారు. ఇంకా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తెలుగుదేశంలోకి వలసలు భారీ ఉండనున్నాయని, ఏఎస్‌పేట మండలంలో మరింతభారీగా ఉంటాయని పలువురు చర్చించుకుంటున్నారు.



# .శ్రీవెంకటేశ్వరస్వామిఆలయ వార్షికోత్సవం

### అష్టబంధనమహాసంప్రోక్షణ

### (కుంభాభిషేకం)

### దేదీప్యమానంగా ఏర్పాట్లు

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు పట్టణంలోని కొలగానిధర్మసత్రం ఏరియాలోని శ్రీశ్రీశ్రీ పద్మావతిగోదాసమేతవెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మించి 12సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈదపా వార్షికోత్సవాన్ని శ్రీ వెంకటేశ్వరస్వామివార్ల ష్టబంధనమహాసంప్రోక్షణ(కుంభాభిషేకం)మహోత్సవంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించేలా ఏర్పాట్లు గావిస్తున్నారు. ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్ది విద్యుత్‌దీపాలంకరణ గావిస్తున్నారు. యాగశాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈమేరకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్, మాజీ శాసనమండలి సభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షణలో ఆలయ భక్తమండలి సభ్యులు ఏర్పాట్లుచేస్తున్నారు. 12సంవత్సరాల క్రితం రాఘవేంద్రరెడ్డి దాదాపు 1.5కోట్ల రూపాయలు వెచ్చించి ఆలయాన్ని సర్వాంగసుందరంగా నిర్మించి తిరుమల,తిరుపతి దేవస్థానం సహకారంతో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ఆయన చేతులమీదుగా ప్రతిష్టించారు. నాటినుండి అర్చకులు గోపాల్‌స్వామి, గౌతంస్వామిలచే నిత్యధూపదీపనైవేద్యాలు సమర్పిస్తుండగా భక్తులు విరివిగా వచ్చి స్వామి,అమ్మవార్లను సందర్శించుకుంటుంటారు. దాంతోపాటు ప్రతినెలా మూలా నక్షత్రం సందర్భంగా వైకుంఠద్వారదర్శనం ఏర్పాటు చేస్తుంటారు. ప్రముఖమైన పండుగలు, కార్తీకమాసం, మహాశివరాత్రి, ముక్కోటి ఏకాదశి, సంక్రాంతి, ఉగాది తదితర సందర్భాల్లో ఆలయాన్ని సర్వాంగసుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించి వివిధ ప్రత్యేక ఏర్పాట్లు గావించి భక్తులు సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తుంటారు. అదీగాక భక్తమండలి సభ్యుల కుటుంబంలోని వారి జన్మదినోత్సవాలు, వివాహవార్షికోత్సవాలకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులకు పంచిపెడుతుంటారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆలయంలో ఈ ఏర్పాట్లన్నీ చేస్తుండగా ఆయన కుటుంబసభ్యులు భాగస్వామ్యులవుతుంటారు. ఆలయం నిర్మించి12సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈదపావార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా రాఘవేంద్రరెడ్డి ఏర్పాట్లు గావించారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి గ్రామోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించనున్నామని బొమ్మిరెడ్డి పేర్కొన్నారు. ఏప్రెల్1వతేదీనుండి4వతేదీవరకు ఉత్సవాలు నిర్వహించనున్నామని బొమ్మిరెడ్డి వివరించారు. శ్రీవైఖానసభగవత్‌శాస్త్రరీత్యా తిరుమల సాంప్రదాయపద్ధతిలో తిరుపతి వేదపండితుల ఆధ్వర్యంలో నాలుగురోజులపాటి ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని, భక్తులు విరివిగా హాజరై స్వామి, అమ్మవార్లను సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని రాఘవేంద్రరెడ్డి కోరారు. కార్యక్రమాల్లో పాల్గొని స్వామి కరుణాకటాక్షాలు పొందాలి నాలుగురోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని రాఘవేంద్రరెడ్డి కోరారు. ఏప్రెల్1వతేదీ సాయంత్రం 6గంటలకు భగవత్‌ప్రార్థన, విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అఖండదీపారాధన, మృత్సంగ్రహణం, మేదినీపూజ,



అంకురార్పణము, హారతి , తీర్థప్రసాదవినియోగం కార్యక్రమాలుంటాయని ఆయన వివరించారు. ఏప్రెల్2వతేదీన ఉదయం 8గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యఆరాధనం, పౌండరీకఅగ్నిగుండంనందు అగ్నిప్రతిష్ట, అకల్మష, ప్రాయశ్చిత్తహోమం, యజమాన, ఆచార్యవరణ:, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాసన, రక్షాబంధనం, హారతీ, సాయంత్రం కూడా ఇదేతరహా పూజలు, తీర్థప్రసాదవినియోగం కార్యక్రమాలుంటాయన్నారు. ఏప్రెల్3వతేదీ, 4వతేదీ కూడా ఇదేరకమైన ప్రత్యేక పూజలుంటాయని,4వతేదీ మధ్యాహ్నం 12.30గంటలకు కళా బృందాల వాయిద్యాలతో సాంప్రదాయవస్త్రధారణలతో మహిళల కోలాటాలతో బాణాసంచా శబ్దాలతో కోలాహలంగా స్వామివారి గ్రామోత్సవం(శేషవాహనసేవ) జరుగుతుందని రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఆలయం వద్ద, పట్టణ వీధుల్లో సర్వాంగసుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించడంతోపాటు ఆర్చ్‌లు కూడా ఏర్పాటుచేస్తున్నారు. శ్రీవారి గ్రామోత్సవంలో పట్టణంలోని ప్రధానకూడళ్ళలో మాత్రమే ఆస్థానం ఉంటుందని, ఆయా ప్రాంతాల భక్తులు అక్కడే స్వామివారికి నైవేద్యాలు సమర్పించాలని, శ్రీవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

కంకణధారణలు 1,2తేదీల్లో

ఏప్రెల్1వతేదీన సాయంత్రం 7నుండి8గంటలలోగా, 2వతేదీ ఉదయం9నుండి11గంటల లోగా కంకణధారణలు చేయబడునని, కంకణధారణ చేయించుకునే దంపతులు క్రమంతప్పకుండా విధిగా రెండుపూటలా దీక్షావస్త్రములు ధరించి దేవాలయానికి రావాలని, బ్రహ్మచర్యం పాటించాలని, ఏప్రెల్5వతేదీ ఉదయం దేవస్థానంలో కంకణవిసర్జనం చేయాలని రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు, గ్రామోత్సవాల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామి,అమ్మవార్లను సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని, స్వామి,అమ్మవార్ల కృపకుపాత్రులై సకలపాపములనుండి విముక్తులు కావాలని, సకల శుభాలు పొందాలని రాఘవేంద్రరెడ్డి కోరారు.

**శాశ్వతనిధికి దాతలు సహకరించాలి**

12సంవత్సరాలుగా భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ శాశ్వతనిధికి దాతలు సహకరించాలని రాఘవేంద్రరెడ్డి కోరారు. శాశ్వతనిధి ఏర్పాటుచేయాలని, తద్వారా ఆలయ నిర్వహణకు వినియోగపడాలన్న సంకల్పంతో ఉన్నామని, శాశ్వతనిధికి దాతలు తమవంతుగా తమ శక్తికొలదీ విరాళాలు అందించాలని, దాతలు స్వామివారి బ్యాంకు ఖాతా నెంబరు 070110100152160(యూనియన్‌బ్యాంకు,ఆత్మకూరు, ఐఎఫ్‌ఎస్‌సికోడ్ యుబిఐఎన్0807010)కు పంపాలని రాఘవేంద్రరెడ్డి కోరారు. ఈనగదును ఫిక్సుడు డిపాజిట్‌చేసి తద్వారా వచ్చే వడ్డిని మాత్రమే దేవస్థాననిర్వహణకు వినియోగిస్తామని ఆయన తెలిపారు.

## గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు నడిమూరు నందలి శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ దేవతలకు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు ఉదయాన్నే అభిషేకములు జరిపించి స్వామి వారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని కాయ కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు ఈ కార్యక్రమాలను గురువారెడ్డి పర్యవేక్షించారు

## రాజుపాలెంలో వెంకటేశ్వర స్వామి శంకుస్థాపన



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని చుంచులూరు పంచాయతీ రాజుపాలెం గ్రామంలో వెలసివున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన పునః నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఎంతో ఘనంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల హోమాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించి కలశ స్థాపన చేశారు. పక్క గ్రామాలైన చుంచులూరు పడమటి నాయుడుపల్లి కొత్తపల్లి గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జననేత మేకపాటి అభినవరెడ్డి జన్మదిన వేడుకలు



**ఉదయగిరిమేజర్ న్యూస్.**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డికి చేదోడు వాదోడుగా ఉంటు, నిత్యం తన తండ్రి గెలుపు కొరకే అహర్నిశలు కృషి చేస్తున్న మేకపాటి అభినవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి వైసిపి పార్టీ ప్రధాన కార్యాలయంలో నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకపాటి అభినవరెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు, వైసిపిఅభిమానులు కార్యకర్తలు, నాయకులు అందరికీ వందనములు తెలిపారు.

# వైభవంగా ఉస్తాద్ బాబా గంధ మహోత్సవం

**అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లో వెలసి ఉన్న శ్రీ హజ్రత్ మీర్జా మహమ్మద్ హుస్సేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్ బాబా వారి గంధమహోత్సవం ఆదివారం రాత్రికి అత్యంత వైభవంగా నిర్వహించారు గంధంను సుగంధ ద్రవ్యాలతో కలిపి గంధ కలిశాన్నిఉస్తాద్ బాబా మంజిల్ నుండి ఊరేగింపుగా భక్తి కీర్తనలు, ఫకీరుల జరబులు, మేళ తాళాలతో బాణాసంచా కాలుస్తూ మొదటగా స్థానిక పెద్ద దర్గా శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారికి గంధమును ఎక్కించి అనంతరం ఫక్రుద్దీన్ బాబా దర్గాలో గంధం ఎక్కించారు అక్కడినుండి ఉస్తాద్ బాబా దర్గాకు చేరుకొని గంధమును బాబా సమాధులకు లేపనం చేసి ప్రత్యేక సలాములు పాడి ప్రార్ధనలు చేశారు అనంతరం భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు ఈ గంధమహోత్సవ కార్యక్రమాలు దర్గా సజ్జాద నషీన్ ఎం అబ్బాస్ అలీ బేగ్, మేనేజ్మెంట్ మొహమ్మద్ రహమత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు గంధ మహోత్సవానికి అతిధులుగా ఎస్ జి ఎన్ జునేద్ పాషా, హజ్రత్ మౌలానా ఖారి షా మొహమ్మద్ తాజుద్దీన్ అల్ ఉమర్ పాషా సజ్జద నసీన్ దర్గా షా రఫీఉద్దీన్ ఖందారి, యాకూబ్ ఖాద్రి కాజీపేట, సూఫీ బాబా, ఎస్



జి ఎన్ ఫయాజ్ అహ్మద్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉస్తాద్ బాబా కుమారులు హాఫీస్ ఇబ్రహీం బేగ్,రహమతుల్లా బేగ్,హబీబుల్లా బేగ్, ఆషీఖానే ఉస్తాద్ బాబా రహీం, రవూఫ్, అఫ్జల్, ఇబ్రహీం, మునీం,జాకీర్ అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదాలను కలిసిన రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ నాయకులు అమరావతి కృష్ణారెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని సోమవారం రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, 25 కళా సంఘాల గౌరవాధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి అమరావతి కృష్ణారెడ్డి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు కొద్దిసేపు నెల్లూరు రూరల్ నియోజకవర్గం రాజకీయ అంశాలపైన, హోటల్స్ పరిశ్రమ పైన, కళాకారుల సమస్యల పైన సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అమీర్జాన్, హరినాథ్ రెడ్డి, పలువురు కళాకారులు ఉన్నారు.



## జనసేన కార్యాలయాన్ని ప్రారంభించిన సుజయ్ బాబు

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీలో సోమవారం 53, 54 డివిజన్ల జనసేన క్లస్టర్ ఇంచార్జ్ షేక్ ఆలియా ఆధ్వర్యంలో జనసేన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాయకులు, కార్యకర్తల సౌలభ్యం కోసం ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు కేవలం 45 రోజులు మాత్రమే ఉందని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచించిన విధంగా ఉమ్మడి బీజేపీ,టీడీపీ జనసేన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. నెల్లూరు జిల్లాలో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నగార ప్రధాన కార్యదర్శులు కాంతర్ , అజయ్ బాబు , డివిజన్ ఇంచార్జులు మస్తాన్ ,



శ్రీమంతుల కిషోర్ , వావిల బాలాజీ ,షేక్ షకీర్ , పెడడా ఆనంద్ రావు , నాగూరు బాబు , సాయి , తెలుగుదేశం 53,54 క్లస్టర్ ఇంచార్జ్ జహీర్ , తెలుగు దేశం నాయకులు సాజిద్ , అజీమ్ , ఆల్టాఫ్ ,మంజు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి జనసేన నుండి పసుపులేటి సమక్షంలోచేరికలు

**కావలి మేజర్ న్యూస్:** స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన పసుపు సుధాకర్ వర్గంలోకి రోజురోజుకీ కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన, వైసిపి పార్టీ నుంచి చేరికలు జరుగుతున్నాయి. అదే విధంగా సోమవారం స్థానిక పదో వార్డు నుండి జనసేన వైసిపి నాయకులు స్వతంత్ర అభ్యర్థి సుధాకర్ వర్గంలో చేరికలు జరిగాయి కార్యకర్తలను పసుపులేటి సుధాకర్ పార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించారు. కావలి పట్టణంలో తోపాటు రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముఖ్య నేతలు అనుచరులు స్వచ్ఛందంగా పసుపులేటి పార్టీలో చేరి మద్దతు ప్రకటిస్తున్నారు. చలంచెర్ల పంచాయతీకి చెందిన టిడిపి నేతలు తాళ్లూరు శోభన్ బాబు, మల్లికార్జున చేరారు. ఈ సందర్భంగా మద్దతు తెలిపిన వారు మాట్లాడుతూ, సాధారణంగా నాయకులు ఎన్నికల్లో గెలిచాక నియోజకవర్గం ఏదో ఒకటి చేస్తామని ప్రకటిస్తారని, కానీ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత సామాజిక సేవ కార్యక్రమాలు గ్రామాలకు కావలసిన వీధిలైట్లు, మంచినీరు



అందిస్తు అభివృద్ధి చేసిన ఏకైక వ్యక్తి పసుపులేటి సుధాకర్రని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలు తమకు ఎంతగానో ఆకర్షించేయని తెలిపారు. కచ్చితంగా ఎన్నికల్లో పసుపులేటి సుధాకర్ను గెలిపించుకుని తీరుతామని వారు తెలిపారు.

## వింజమూర్‌లో హోలీ సంబరాలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలో హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని సంబరాలు చేసుకున్నారు ఇక్కడ నివసిస్తున్న వివిధ రాష్ట్రాల ప్రజలు ముఖ్యంగా రాజస్థానీయులు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు స్థానిక బంగ్లా సెంటర్ నందు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చెడుపై విజయానికి చిహ్నంగా ఈ పండుగను జరుపుకుంటున్నామని వారు తెలియజేస్తున్నారు ఎన్నో ఏళ్లుగా శత్రువులుగా ఉన్నా వారిని



మిత్రులుగా మార్చుకునే శక్తి హోలీకి ఉందని తెలిపారు హోలికా అనేటువంటి అనేటువంటి శక్తి దానిలోని రాక్షసత్వాన్ని అణచివేసి ప్రశాంతతను మేలుకొలిపే పండుగ హోలీగా జరుపుకుంటున్నట్టుగా వారు తెలిపారు రాజస్థానీయులు ముఖ్యంగా అత్యంత వేడుకగా ఈ పండుగను జరుపుకున్నారు

# 31 డివిజన్ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరికలు





### -ఆహ్వానించిన కోటంరెడ్డి సోదరులు

**నెల్లూరు ( మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, కొత్తూరు వడ్డిపాలెం కు చెందిన వల్లెపు రమేష్, మల్లి సుధ వారి మిత్రబృందం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, కూకాటి హరి బాబు యాదవ్, యానాదయ్య, జమీర్, విగ్నేశ్వర రావు, విజయ్ రెడ్డి, నాగేశ్వర రావు, మల్లి సుబ్బరాయుడు, విజయమ్మ, వెంకటలక్ష్మి, అశోక్, ఏ. అజయ్, కే. సురేష్, రాజేష్, మస్తాన్, కే. రాజేష్, ఢిల్లీ బాబు, రాముడు, లక్ష్మణుడు, సుబ్బా రావు, వంశీ, కే. వేణు తదితరులు పాల్గొన్నారు.

# బృహత్తర నిత్యాన్నదానం అత్యద్భుతం -పేదలకు వరప్రసాదం



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వవైద్యశాలలో స్థానికుడు, హైదరాబాదులో స్థిరపడిన శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఏర్పాటుచేసిన నిత్యాన్నదాన కార్యక్రమంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘ(ఆపస్) నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా సేవలందించారు. హాస్పిటల్‌కు వచ్చే ఔట్‌పేషెంట్లు, వారితోపాటు వచ్చే సహాయకులు, ఇన్‌పేషెంట్ల వద్ద ఉంటుండే సహాయకులకోసం కంచిపరమేశ్వరరెడ్డి తన జన్మస్థలంలో సామాజికసేవా కార్యక్రమం నిర్వహించాలన్న తలంపుతో ఏడాదిక్రితం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అందుకుగాను దాదాపు 60లక్షల రూపాయల వ్యయంతో స్వంత భవనం కూడా నిర్మించారు. రోజుకు కనీసం 700మందికి అత్యంత రుచికరంగా,హోటల్‌భోజనాన్ని మరిపించే విధంగా నాలుగుకూరలు, రసం, మజ్జిగలతో అందరికీ సమకూరుస్తున్నారు. కంచి దాతృత్వం, సేవాగుణంలను అన్నివర్గాల వారు కొనియాడుతుంటారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. పట్టణానికి 2కిలోమీటర్లదూరంలో హాస్పిటల్ ఉన్నందున రోగులు, వారి బంధువులు హాస్పిటల్‌లో వైద్యపరిక్షలు చేయించుకొని వ్యయప్రయాసలతో ఆత్మకూరుకు వెళ్ళి భోజనాలు తెచ్చుకోవడం ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితిని గమనించిన కంచి ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దాంతో వివిద ప్రజాసంఘాల వారు, ఉద్యోగ,భక్తమండలి,ఉపాధ్యాయ వర్గాలవారు తరచూ అక్కడికెళ్ళి తమవంతుగా స్వచ్ఛందంగా సేవలందిస్తుంటారు. ఈకార్యక్రమాన్ని కంచి మిత్రబృంద ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డిలు నిత్యం పర్యవేక్షణ చేస్తుంటారు. స్థానిక తెలుగుభారతిసేవాపమితి ప్రతినిధులు నిత్యం సేవలందిస్తుంటారు. కాగా సోమవారం ఆపస్‌నాయకులు స్వచ్ఛందంగా సేవలందించారు. అక్కడి అన్నదాన కార్యక్రమం, హాస్పిటల్‌కు వచ్చే పేదలు భోజనం చేస్తుండడం తదితరాలను వారు పరిశీలించి దాత కంచిపరమేశ్వరరెడ్డి సేవానిరతిని కొనియాడారు. జన్మనిచ్చిన గడ్డపై భారీవ్యయంతో అత్యంత బృహత్తర నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించడం, జన్మస్థలానికి పెద్ద మొత్తంలో స్వంతనిధులు వెచ్చించి శాశ్వతంగా కొనసాగించేలా నిర్ణయించడం సంతోషదాయకమని వారు పేర్కొంటూ పవిత్ర హోలీనాడు తాము ఈబృహత్తర కార్యక్రమంలో స్వచ్ఛందంగా సేవలందించడం అదృష్టమని పేర్కొనడంతోపాటు దాత పరమేశ్వరరెడ్డికి అభినందనలు తెలిపారు. తమ కార్యక్రమానికి సహకారమందించాలని, ఉపాధ్యాయులు తమ విజ్ఞానంతో సలహాలు, సూచనలు ఇవ్వాలని నిర్వాహకులు వారిని కోరారు. ఈకార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పట్నం అనీల్‌కుమార్, కార్యక్రమపర్యవేక్షకులు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, తెలుగుభారతిసేవాసమితి నాయకులు కొల్లా వెంకటేశ్వర్లు, ఆపస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలగానే మిగిలిన బెస్తల ఎస్టీజాబితా

### -అమలుకు నోచుకోని హామీలు

### -ఎన్నికలసమయంలో గుర్తుచేసుకుంటారా...

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** దశాబ్ధాల తరబడి మత్స్యకారులైన బెస్త సంఘీయులను ఎస్టీల జాఇబితాలో చేర్చాలన్న కల నెరవేరలేదు. నేతలెందరో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలు చేసిన బెస్త సంఘీయులు 2009లో డిల్లోలో కూడా ధర్నా చేశారు. అప్పట్లో యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ వారికి హామీ ఇచ్చినా అమలుకాకపోగా 2014నుండి అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వమైనా పట్టించుకోవాలని, మత్స్యకారులైన బెస్తసంఘీయులను ఎస్టీల జాబితాలో చేర్చాలని వారంతో కోరుతూనే ఉన్నా తమ కోరిక నెరవేరడంలేదని వారంతా ఆవేదనతో ఉన్నారు. 2009లో ఆంధ్రప్రదేశ్ నుండి అప్పటి రాష్ట్ర బెస్తసంక్షేమ సంఘ నాయకుడు దివంగత వి.వి.శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో వివిద జిల్లాలకు చెందిన సంఘ నాయకులు200మంది డిల్లీకి వెళ్ళగా నెల్లూరు జిల్లానుండి ఆసంఘ జిల్లా అధ్యక్షుడు పుట్టుబోయిన సుబ్బరాయుడు(ఆత్మకూరు మండలం మహిమలూరు), జిల్లా నాయకులు ఎం.వెంకటేశ్వర్లు,. మద్దినేని నారాయణ, సి.హెచ్.రాజశేఖర్‌లు కూడా వెళ్ళి పార్లమెంట్ భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనాదిగా అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధికి నోచుకొనక నానా అవస్థలు పడుతున్నామని, కుల వృత్తితో జీవనం సాగించాలంటే తగిన అవకాశాలు లేవని, తమ కులాన్ని ఎస్టీల జాబితాలో చేర్చితో అన్నిరంగాల్లో సంక్షేమఫలాలు అందుకోగలమని, అభివృద్ది చెందగలమని కోరారు. మహారాష్ట్రకు చెందిన ఎంపి రాథోడ్, వివిద రాష్ట్రాల అధ్యక్షులతో కలిసి తాము యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీని కలిశామని, ప్రణబ్‌ముఖర్జీ, చిదంబరం, మీరాకుమారి తదితర కేంద్రమంత్రులను కూడా కలిశామని, తమగోడు విన్పంచి వినతిపత్రాలు సమర్పించగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీలిచ్చారని ఆసంఘ నాయకులు పేర్కొన్నారు. 1970 నుండి పి.వి.నరశింహారావు, జలగం వెంగళరావు తదితరలంతా ప్రతిపాదించినా తమ సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. నేషనల్ బిసి కమీషనర్, ఏఐటియు, సిఐటియు కేంద్రనాయకులకు కూడా వినతిపత్రాలిచ్చామన్నారు.దేశంలో ఆరు రాష్ట్రాల్లో మినహా మిగతాచోట్ల బెస్తలు ఎస్టీలుగా ఉన్నారని, ఆంధ్రప్రదేశ్‌తో సహా మరో ఐదురాష్ట్రాల్లోనే బిసిలుగా ఉన్నామని వారు వివరించారు. తమ విన్నపంతో సానుకూలంగా స్పందించిన అప్పటి యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి బెస్తలను ఎస్టీల జాబితాలో చేర్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని బెస్తసంక్షేమసంఘ జిల్లా అద్యక్షుడు పుట్టుబోయిన సుబ్బరాయుడు పేర్కొన్నారు. కానీ ఈనాటికీ ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరికో వినపతిపత్రాలు సమర్పించినా కేంద్రంలో అధికారంలో ఉన్న యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ హామీతో తప్పక తమ ఆశ నెరవేరగలదని, కోర్కె ఫలించగలదని గంపెడు ఆశ, కొండంత విశ్వాసంతో డిల్లీ నుండి ఆనాడు తిరిగి వచ్చామని, అప్పటినుండి వారు అధికారంలో ఉన్నంతవరకు ఆశపడి అనంతరం ఆశలు వదులుకొని నూతన ప్రభుత్వంపై ఆశతో ఉన్నామని, ఈనియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్యశాఖల మంత్రి దివంగత మేకపాటి గౌతంరెడ్డికి కూడా వినతిపత్రాలు సమర్పించామని, కేంద్రప్రముఖులకు విన్నవించేందుకు యత్నించామని, ఈ ఎన్నికల సమయంలోనైనా ఏ పార్టీవారైనా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలుచేస్తారేమోనని ఆశతో ఎదురు చూస్తున్నామని సుబ్బరాయుడు పేర్కొన్నారు. వారి ఆశలు ఫలిస్తాయేమో చూడాల్సి ఉంది.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**మర్రిపాడు మేజర్ న్యూస్ :** నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామ సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఉత్తి తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా కాజీపేట కు చెందిన సురేష్ (28) వలస కూలీ నిమిత్తం గ్రామానికి విచ్చేయడంతో రహదారి వెంబడి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో సురేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వెంటనే గ్రామస్తులు పోలీసులు సమాచారం అందించడంతో స్థానిక ఎస్ఐ విశ్వనాధ రెడ్డి తోడు సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిఎన్ పల్లి వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఆనం



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని పడమటి నాయుడు పల్లి గ్రామంలో సోమవారం మన్నే వరుణ్ కుమార్ రెడ్డి వివాహ వేడుకల్లో మాజీ మంత్రి మరియు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెళ్లి కుమారుడిని ఆశీర్వదించారు. ఆయన వెంట టిడిపి నాయకులు శాఖమూరి నారాయణ దశరధరామిరెడ్డి చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులురెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సేవకుల సదస్సులో

## నూతన కమిటీ సభ్యులుఎంపిక.



**వరికుంటపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైనవరికుంటపాడు హోలీ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో పాస్టర్ ఆనంద్ కుమార్ అధ్యక్షతన పాస్టర్ టి. ప్రేమానందం ఆధ్వర్యంలో సేవకుల సదస్సు సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో నూతనంగా కమిటీ సభ్యులుగా గౌరవ అధ్యక్షులు జాన్ బాబు, అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు సుకుమార్, సెక్రటరీ ఆనంద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ అబ్రహం, ట్రెజరీ ప్రేమానందం,కమిటీ నెంబర్లు ప్రసాదు, రామారావు, ప్రకాశం, మత్తయ్య, జకర్య, కమిటీ సలహాదారులుగా ఆర్ జోసెఫ్,నీకోదేమ్, సిహెచ్ జోసెఫ్, కమిటీ సభ్యులను సేవకులు ఎన్నుకున్నారు.

## మేమంతా మెట్టుకూరితోనే



**రాపూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో మెట్టుకూ రు ధనుంజయ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటుచేసిన సేవ్ వెంకటగిరి కార్యక్రమానికి రాపూరు పట్టణం నుండి చుట్టుప్రక్కల పల్లెల నుండి బైక్ లు, ఆటోలలో చెన్ను అభిమానులు మినీ జాతర తలపించేలా అధిక సంఖ్యలో వెంకటగిరి పట్టణానికి రాపూరు నుండి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి చెన్ను తిరుపాల్ రెడ్డి నాయకత్వం వహించారు నల్లవ డ్ల వెంకటరమణారెడ్డి మారం రెడ్డి మధు రెడ్డి, సయీద్, చెన్ను అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "సూర్య"వార్తకు స్పందించిన కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్.


శుభ్రం చేయకముందు


చేసిన తర్వాత

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి బ్రిడ్జి కూడలిలో కావలి శాసనసభ్యులు మాజీమంత్రి కలికి యానాదిరెడ్డి విగ్రహం నిర్మించియున్నారు. ప్రమాదవశాత్తు విగ్రహము పడిపోవడం జరిగింది. అక్కడ నూతనంగా పిల్లర్లు నిర్మించి ఆస్థానములో విగ్రహాన్ని నిలబెట్టాలని నిర్వాహకులు అక్కడ ఇసుక కంకరు చేర్చడం పిల్లర్లు నియమించడం జరిగింది. అయితే ఈ లోపల ఎన్నికల కోడ్ రావడంతో ఎక్కడి కంకర, ఇసుక అక్కడ వేయడంతో ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు బస్సులకు, పాదాచార్లకు రోడ్డు మొత్తం చల్లా చేదురుగా పడి ఇబ్బందులు కలుగజేసినయి దీని విషయమై "సూర్య" వార్త ప్రకటించడంతో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ స్పందించి అక్కడ ప్రదేశాన్ని శుభ్రం చేయించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడంతో ప్రజలు ద్విచక్ర వాహనదారులు, ఆదాచారులు, వాహనదారులు ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రబాబుతోనే యువతకు ఉద్యోగాలు





### ... కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)**చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం 32, 34, 37, 41 డివిజన్ నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల గెలుపుకు, ఓటమికైనా ప్రతి పోరాటానికి విద్యార్థులు, యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 5 సంవత్సరాలో 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తారన్నారు. ఈ దేశంలో రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చేసిన ఘనత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు.

యువత ఆశీస్సులను నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు తనకు అందించాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

## నారాయణ సార్...మా ఆత్మీయ సమావేశానికి రండి

### - మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు ఆహ్వానం పలికిన ఆర్యవైశ్యుల



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణను...ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు నగరం 44వ డివిజన్ ఇన్‌చార్జి దర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో పెద్ద బజార్, 44వ డివిజన్ కి చెందిన ఆర్యవైశ్యులు, క్లాత్ మర్చంట్స్, ఫ్యాన్సీ అసోసియేషన్ సభ్యులు...నారాయణను కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 31వతేదీన నెల్లూరులోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ లో జరిగే ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి నారాయణను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మల్లికార్జున, గోపికృష్ణ, సుబ్బయ్య, భాస్కర్, బాలాజీ, కృష్ణమూర్తి, కోట మధుసూదన్‌రావు, సతీష్, రాజా హజరత్ బాబు, క్లాత్ మర్చంట్స్, ఫ్యాన్సీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సంజీవ్ నగర్ గ్రామానికి వెళ్లే రహదారిపై సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని కొమ్ముూరు నరసింహులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కొత్తపల్లి గ్రామానికి చెందిన నర్సింహులు సంజీవ్ నగర్ గ్రామ సమీపానగల జామాయిల్ తోటలో కాపలాదారులుగా ఉంటున్నాడు. సాయంత్రం గ్రామం నుంచి సంజీవ్ నగర్ కు ఎక్స్ ఎల్ మోపిడ్ వాహనంపై రోడ్డు దాటి వెళుతుండగా ప్రమాదం జరిగింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రుని 108 వాహనంలో ఆత్మకూరుకు తరలించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో మార్గమధ్యంలోనే మృతి చెందాడు.

# సంక్షేమాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ జగన్ కు తోడుగా నిలవాలి

### ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు

### ఓటుతో జవాబు చెప్పాలి

### మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి

### కృష్ణాపురం, బెడుసుపల్లిలో రచ్చబండ కార్యక్రమం



రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందచేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రానున్న 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తోడుగా నిలిచి మళ్లీ ఆయనను ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. మర్రిపాడు (మేజర్ న్యూస్ )మర్రిపాడు మండలం బెడుసుపల్లి, కృష్ణాపురం గ్రామాల్లోని పలు కాలనీల్లో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ముఖాముఖి మాట్లాడారు.

ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ముక్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన 58 నెలల కాలంలో జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించారన్నారు. సంక్షేమాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ఆయనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు.ప్రతిపక్షాలు పచ్చమీడియా సహకారంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవాస్తవ ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని, ప్రజలకు సంక్షేమాన్ని అందచేయలేదని అంటున్నారని అన్నారు. ప్రతి రోజు జగన్ మోహన్ రెడ్డిపై బురద చల్లే విధంగా మాట్లాడుతూ ప్రజలు వాటిని నమ్మాలంటూ ప్రచారాలు చేస్తున్నారని, వారు చేస్తున్న ప్రచారాలు ఏది నిజం కాదన్న విషయం సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు.ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకురావడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి అభివృద్ధిలోకి వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. అదే విధంగా సంక్షేమ ముఖ్యమంత్రి పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సామాజిక పించన్లు అందచేశారని, విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టి అందరూ చదువుకునేలా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు గ్రామస్తులే ముందుకు రావాలని, సమస్య ఉన్నప్పుడు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో గ్రామాల్లో ప్రజలు తెలుపుతున్న సమస్యలను ప్రజాప్రతినిధులు పరిష్కరిస్తూ వస్తున్నారని అన్నారు. మన ప్రాంతంలో సస్యశ్యామలం అయ్యేందుకు హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, రానున్నమూడు,నాలుగు సంవత్సరాలల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అంది ఈ ప్రాంతం సస్యశ్యామలవుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని, మీ ఇంట్లో సంక్షేమం జరిగితేనే ఓటు వేయాలని జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు కోరుతున్నారని, ఆయనను గెలిపించాలంటే ఆయన సారధ్యంలో ఇక్కడ పోటిలో నిలబెడుతున్న అభ్యర్థులను గెలిపించాలని సూచించారుముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 27వ తేది నుంచి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రకు సిద్ధమయ్యారని, ఎన్నికల ప్రచారం 21 రోజుల పాటు ఇచ్చాపురం నుంచి ఇడుపులపాయ వరకు కొనసాగుతుందని, సంక్షేమం అందుకున్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా వీ విజయసాయిరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గంలో శాసనసభ్యునిగా మేకపాటి విక్రమ్ రెడ్డిలు రానున్న ఎన్నికల్లో పోటి చేస్తున్నారని, వారిని అత్యధిక మెజారిటితో గెలిపిస్తే మన ప్రాంత అభివృద్ధి కోసం మళ్లీ ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయించి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకుపై ఓటు వేయాలన్నారు.